హిజాబ్ ధరిస్తే...మీ కేంటి...?

- చదువుకు దూరం చేసే కుట్ర
- రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాలరాసే హక్కు ఎవరిచ్చారు..? : ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీ మిషిన్ సుల్తానా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'హిజాబ్ ధరిస్తే... మీకేంటి...? ఈ పేరుతో మమ్మల్ని చదువుకు దూరం చేసేందుకు మీరు కుట్ర పన్నుతున్నారు...' అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మిషిన్ సుల్తానా ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా కర్నాటకలో జరిగిన సంఘటనలపై ఆమె సోషల్ మీడియా వేదికగా పాలకులకు సంధించిన ప్రశ్నలు వైరల్ అయ్యాయి. 'మనుధర్మం ప్రకారం స్త్రీ స్వాతంత్ర్యానికి సంకెళ్లు వేయజూస్తున్నారు. మనం భారతదేశంలో ఉన్నాం. ఇక్కడి రాజ్యాంగం కూడా అందరికీ సమాన హక్కులను కల్పిస్తోంది. దాన్ని ప్రతిఒక్కరం అనుసరిస్తున్నాం. ఆచరిస్తున్నాం. వాటి ప్రకారం..ఏది కావాలనుకుంటే అది ధరించమని, ఏది చదవాలని ఉంటే దాన్ని చదువు అని రాసి ఉన్నది. విద్యా హక్కు ప్రకారం.. ఇప్పుడు మమ్మల్ని దాన్నుంచి దూరం చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఓవైపు బేటీ బచావో..బేటీ పడావో అంటూ..కేవలం ముస్లిం విద్యార్థినులు అనే కారణంతో..చదువునుంచి దూరం చేస్తారా..? ఆ యువతులను జీవించే అధికారాన్ని గుంజుకోవాలనుకుంటున్నారు.. ఇది ఎంతవరకు సమంజసం..? హిజాబ్ ధరించి చదువుకోవాలనుకుంటున్న ముస్లిం యువతులను కాషాయ మూకలు అడ్డుకోవటం ఎంతవరకు కరెక్ట్..? రాజ్యాంగ సవరణలు తెచ్చి..రుద్దాలనుకున్నా... అవి ఆమోదయోగ్యం కాకపోతే...వాటిపై గళమెత్తుతాం. పోరాటం చేస్తాం. అలా చేస్తే మాపై రాజద్రోహం ముద్రవేస్తారా..? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వతీరుపై ఎవరైనా విమర్శిస్తే..వారిపై రాజద్రోహం కేసులు పెట్టడం ఆనవాయితీగా మారింది. ఇలాంటి తీరు సరైందేనా..? రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం..భావ స్వేచ్ఛ ప్రకటన, నిర్దేశిత హక్కులకు లోబడి బతకమని ఉన్నది. ఆ హక్కును రాజ్యాంగం ప్రసాదించింది. అయితే బీజేపీ ప్రభుత్వం ఎందుకని అడ్డుకుంటుంది.? ఆక్షేపిస్తోంది..? ఆ పార్టీ మనుధర్మం శాస్త్రాన్ని అనుసరిస్తోంది. దాని ప్రకారం.. స్త్రీ స్వాతంత్ర్యానికి అనర్హురాలు. ఇప్పుడు బీజేపీ దాన్ని అమలు చేయాలనుకుంటున్నదా..? ఇలాంటి దురాలోచనను విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ తరపున హెచ్చరిస్తున్నాం...' అని సుల్తానా తెలిపారు.

ఉన్నత పదవుల్లో దోషుల నియామకాలా?

- జేఎన్‌యూ వీసీగా శాంతిశ్రీ నియామకంపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థల్లో ఒకటైన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా శాంతి శ్రీ ధూళిపూడిని నియమించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర విద్యా శాఖ చేపట్టే ఇటువంటి నియామకాల్లో నాణ్యతా ప్రమాణాలు, నైపుణ్యాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన తీరు తాజా చర్యతో ప్రస్ఫుటమవుతోంది. బహుశా ఏ మాత్రమూ వెనుకాడని రీతిలో శాంతిశ్రీ వ్యక్తం చేసే హిందూత్వ మితవాద రాజకీయ అభిప్రాయాలే ఈ పదవిలో ఆమెను నియమించేందుకు అన్నింటికన్నా పెద్ద అర్హతగా మారినట్లు కనిపిస్తోంది. గతంలో ఆమె చేసిన ట్వీట్లు చూస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. మహాత్మా గాంధీని హత్య చేయడమే ఏకైక పరిష్కార మార్గమనే రీతిలో నాథూరాం గాడ్సే చర్యను ఆమె సమర్థిస్తూ గతంలో ట్వీట్లు చేశారు. భారత ముస్లింలను ఊచకోత కోయాలంటూ పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం పోరు బాటలో సాగిన రైతాంగాన్ని పరాన్నజీవులు, మధ్య దళారీలు, మధ్యవర్తులు అంటూ ఎద్దేవా చేస్తూ రైతాంగ ఉద్యమాన్ని అవహేళన చేశారు. జేఎన్‌యూ విద్యార్థులను, ఫ్యాకల్టీని 'ఓడిపోయినవారు', జిహాదీస్టులుగా వ్యాఖ్యానించారు. తాజాగా మూడు రోజుల నుంచి ఆమె ఈ ట్వీట్‌లకు దూరం పాటిస్తున్నారు. ఈ ట్వీట్లపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్లు వస్తున్నాయి. పూనే యూనివర్సిటీలో ఆమె డైరెక్టర్‌గా వున్న సమయంలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెంటర్‌లో విద్యార్థుల ప్రవేశాలకు పీఐఓ కోటాను దుర్వినియోగం చేశారంటూ జ్యుడీషియల్ కమిషన్ ఆమెను దోషిగా నిర్ధారించింది. ఆ రకంగా, నైతికత, సమగ్రతా విలువలు కలిగిన ఉన్నత స్థాయి వ్యక్తులను మాత్రమే వైస్ ఛాన్సలర్లగా నియమించాలని కచ్చితంగా పేర్కొంటున్న, దీర్ఘకాలంగా వున్న యుజిసి నిబంధనలను ఈ విషయంలో కేంద్ర విద్యా శాఖ పక్కకు నెట్టేసింది. అమల్లో వున్న నిబంధనలన్నింటినీ ఉల్లంఘించి ఇటువంటి నియామకాల్లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై వివరణ ఇవ్వాలని డిమాండ్లు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకం పూర్తి కాలేదు

- కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానందరాయ్

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకం ఇంకా పూర్తి కాలేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ అన్నారు. రాజ్యసభలో బీజేపీ ఎంపీ జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సమాధానమిచ్చారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు లేఖలు రాసిందని అన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య కొన్ని ఆస్తులు విషయంలో సయోధ్య కుదరట్లేదన్నారు. ఏకాభిప్రాయంత ఆస్తుల విభజన జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ఇప్పటికే 26 సమావేశాలు నిర్వహించామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కొన్ని సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం అవసరమని పేర్కొన్నారు. అంతేగాక చర్చలు, పరస్పర సంప్రదింపుల ద్వారా ఇరు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు.

ప్రధాని మోడీపై సభా హక్కుల ఉల్లంఘన! : టీఆర్ఎస్

ప్రధాని మోడీపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చే అంశాన్ని టీఆర్ఎస్ పరిశీలిస్తున్నది. రాజ్యసభలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా ఉన్నాయని టిఆర్ఎస్ ఎంపీలు విమర్శించారు. పార్లమెంట్ నిబంధనలు, నియమాల మేరకు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆమోదం పొందిందనీ స్పష్టంచేశారు. పార్లమెంట్ కార్యకలాపాలను, చట్టసభను దిగజార్చేలా, పార్లమెంట్ ప్రిసైడింగ్ అధికారులను అగౌరవ పరిచేలా ప్రధాని వ్యాఖ్యలున్నాయని కేకే ఆరోపించారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రధాని వ్యాఖ్యలు

- బీజేపీ పాలిత రాష్ట్రాలకే నిధులు
- ఇతర రాష్ట్రాలకు ఇబ్బందులు : మంత్రి కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు ఉన్నాయనీ, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేండ్లు కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని కేంద్రానికి సీఎం కేసీఆర్ వినతిపత్రాలిచ్చినా కనీసం స్పందన లేకపోవడం దారుణమన్నారు. కేంద్రం నిధులివ్వకున్నా వివిధ రంగాలలో తెలంగాణ గొప్పగా పురోగమిస్తున్నదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రధానితో సహా కేంద్ర మంత్రులు కూడా అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రానికి గొప్ప ఆదాయ వనరులిచ్చే రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రభాగంలో ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే నిధులివ్వడం, ఇతర రాష్ట్రాలను ఇబ్బందులకు గురి చేయడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. తెలంగాణ భూభాగంలో ఉన్న సీలేరు పవర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చేసి మోడీ తమకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగితే స్పందనలేదని విమర్శించారు. ఐటీఆర్ ప్రాజెక్టుకు 49 వేల ఎకరాల భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పినా.. కావాలనే కర్ణాటకకు తరలించారని విమర్శించారు. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని కొన్ని గ్రామాలు తమను తెలంగాణలో కలపాలని డిమాండ్‌నూ పట్టించుకోవట్లేదన్నారు.

హిజాబ్ వివాదంపై జోక్యం చేసుకోండి

కేంద్రానికి సీపీఐ(ఎం) నేత లేఖ

కర్నాటకలో నిరసన వ్యక్తంచేస్తున్న ముస్లిం మహిళల అరెస్టు

బెంగళూరు : కర్నాటకలో జరుగుతున్న దురదృష్టకర సంఘటనల పట్ల జోక్యం చేసుకోవాలంటూ సీపీఐ(ఎం) నేత, ఎంపీ ఎలమారం కరీం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి లేఖ రాశారు. హిజాబ్ ధరించినందున ఉడుపిలో ముస్లిం విద్యార్థినులు తరగతులకు హాజరయ్యే హక్కును కోల్పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో మత పరమైన విభజనలను సృష్టించాలనే ఉద్దేశంతో అనవసరపు వివాదాలను సృష్టిస్తున్నారనే వాస్తవాన్ని గమనించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ఉడుపి జిల్లాలోని కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి హిజాబ్ ధరించిన విద్యార్థులను అనుమతించకపోవడంతో ఈ వివాదం ప్రారంభమైందనీ, ఇది ముస్లిం కమ్యూనిటీలో విస్తృత నిరసనలకు దారితీసిందని అన్నారు. ఇప్పటివరకు ముస్లిం యువతులు ఎటువంటి అభ్యంతరం లేకుండా హిజాబ్ ధరించి తరగతులకు హాజరయ్యేవారని, అయితే వారు డ్రెస్ కోడ్‌ను పాటించడం లేదంటూ తరగతులకు హాజరయ్యేందుకు నిరాకరించారని అన్నారు. ఇది పూర్తిగా వాస్తవాన్ని తప్పుదోవ పట్టించే అంశమని.. గత కొన్నేండ్లుగా వారు యూనిఫామ్‌పై హిజాబ్ ధరిస్తున్నారని అన్నారు. కొన్ని విద్యా సంస్థలు అయితే వారికి డ్రెస్ కోడ్ పాటు హిజాబ్ రంగును కూడా నిర్దేశించాయని లేఖలో పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా అక్కడ ఎలాంటి వివాదాలు తలెత్తలేదని చెప్పారు. దీంతో ఇది రెండు వర్గాల మధ్య విభజనను సృష్టించేందుకు,

మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా లేవనెత్తిన అంశంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన హోదాలో ఈ వివాదాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని భావించామనీ, అయితే అవి జరగలేదని అన్నారు. ఈ వివాదం పేరుతో ముస్లిం బాలికలు చదువుకునే హక్కును, తరగతులకు హాజరయ్యే హక్కును హరించవద్దని తాను అభ్యర్థిస్తున్నట్టు ఎలమారం కరీం ఆ లేఖలో పేర్కొన్నారు.

విద్యను నేర్చుకునే వారి ప్రాథమిక హక్కును ఏ విధంగానైనా కాపాడాలని, ఇటువంటి వివాదాలను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలని.. ఈ వివాదంపై మీరు తక్షణమే జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నట్టు లేఖలో తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో బీజేపీకి మరో షాక్..

కాంగ్రెస్‌లో చేరిన మహిళా మోర్చా ప్రెసిడెంట్

డెహ్రాడూన్ : మరికొన్ని రోజుల్లో ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా.. బీజేపీకి షాక్ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి భగత్ సింగ్ కోశ్యారీ బంధువు, బిందుఖట్టా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ప్రెసిడెంట్ మాయా కోశ్యారీ.. మంగళవారం బీజేపీని వీడి, కాంగ్రెస్‌లో చేరారు.

తనతో పాటు ఆరుగురు ఆఫీస్ బేర్సర్‌తో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి, లాల్కువాన్ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి హరీష్ రావత్ ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. అంతకముందు జనవరిలో బీజేపీ బహిష్కృత నేత, మాజీ మంత్రి హరక్ సింగ్ రావత్ కూడా కాంగ్రెస్‌లో చేరిన సంగతి విదితమే.

కేరళపై వివక్ష తగదు

పార్లమెంట్‌లో వామపక్ష ఎంపీలు ధర్నా

న్యూఢిల్లీ : బడ్జెట్ కేటాయింపుల్లో కేరళపై వివక్ష తగదని సీపీఐ(ఎం) పార్లమెంటరీ పార్టీ నేత ఎలమారం కరీం విమర్శించారు. బుధవారం పార్లమెంట్ ఆవరణంలో గేట్ నెంబర్ ఒకటి వద్ద వామపక్ష ఎంపీలు ధర్నా చేపట్టారు. "కేరళపై వివక్ష ఆపాలి. కేటాయింపులు పెంచాలి. జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఆందోళన. మాకు బడ్జెట్ కేటాయింపులు కావాలి" అంటూ ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎలమారం కరీం మాట్లాడుతూ బడ్జెట్‌లో కేరళ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఎంపీలు సోమ ప్రసాద్, వి.శివదాసన్, జాన్ బ్రిట్టాస్, ఎఎం ఆరిఫ్, సీపీఐ ఎంపీ బినయ్ విశ్వం, కేరళ కాంగ్రెస్ ఎంపీ కెఎం మణి తదితరులు పాల్గొన్నారు.

కలకలం సృష్టిస్తున్న కర్నాటక : కమల్‌హాసన్

చెన్నై : కర్నాటకలోని హిజాబ్ వివాదంపై నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షుడు కమల్‌హాసన్ స్పందించారు. కర్నాటకలో జరుగుతున్న పరిణామాలు దేశవ్యాప్తంగా కలకలం సష్టిస్తున్నాయని అన్నారు. అమాయకపు విద్యార్థుల్లో మతవిద్వేషాలను రెచ్చగొట్టి విషపు విభజనలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పొరుగు రాష్ట్రంలో జరుగుతున్న ఈ వివాదాలు తమిళనాడులోకి చొరబడకుండా జాగ్రత్తపడాలని అన్నారు. ప్రగతిశీల శక్తులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిదని ట్వీట్ చేశారు.

హిజాబ్ వివాదం హేయనీయం : మలాలా

కర్నాటకలో కొనసాగుతున్న హిజాబ్ వివాదంపై నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్ జాయ్ స్పందించారు. 'ముస్లిం బాలికల్ని హిజాబ్‌లతో పాఠశాలల్లోకి వెళ్లనివ్వకపోవడం అత్యంత హేయనీయం' అని పేర్కొన్నారు. ట్విట్టర్ వేదిక ద్వారా ఆమె స్పందించారు. 'చదువులు, హిజాబ్‌లు ఏదీ ముఖ్యమో ఎంచుకోవాలని కళాశాల బలవంతం చేస్తోంది. ఆడపిల్లలన్ని హిజాబ్‌లు ధరించి పాఠశాలకు వెళ్లనివ్వకపోవడం దారుణం. ముస్లిం మహిళలను చిన్న చూపు చూడటం భారత్‌లోని నేతలు ఆపాలి' అని ట్వీట్ చేశారు.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 12 అంతస్తు, 'డేర్ హౌస్', నం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై,-600 001.
బ్రాంచ్ ఆఫీసు: 102, 15 అంతస్తు, మంగళ టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016.
బ్రాంచ్ ఆఫీసు: సర్వే నం.13ఎ 14 & 108, 25 అంతస్తు, ఎపిఐఐసి కాలనీ, పోతిరెడ్డిపల్లి, సంగారెడ్డి, మెదక్ జిల్లా-502295

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002
యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/జామీనుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రాసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు నేరకుండానే తిరుపరిగింది. కావున, మిమ్మల్ని కోరదమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులోపు వడ్డీతో సరదు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోఉన్న ఏదేని ఇతర రెమిడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం.

క్ర. సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం
1	రుణ ఖాతా నెం.లు X0HEHYD00000475419). డిమాండ్ నోటీసు తేది: 13-12-2021 1) దాసరి మార్తవ్వ మోహన్‌రావు, 2) దాసరి వనజ రవి: ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.214ఎ, ఉషా ఎన్క్లేవ్, శ్రీనగర్ కాలనీ, నహేరియ కాలనీ, హైదరాబాద్-500073.	Rs. 34,00,000/-	08-12-2021 నాటికి రూ. 1,40,47,847.11 దానిపై వడ్డీతోసహా
	ఆస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: హెచ్ఎంటి హిల్స్, కూకట్‌పల్లి గ్రామం మరియు సర్కిల్, జిహెచ్ఎంసి లిమిట్స్ పరిధి, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న) 3185చ.అ.ల నిర్మితమైన ఏరియాతో సర్వే నెం.లు 192, 193, 201, 202, 203 మరియు సర్వే నెం.లు 195 మరియు 196 యొక్క పార్టలోని 200 చ.గ.లు లేదా 167.2చ.మీ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.563పై ఇంటి నెం.2-23-526 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.582, దక్షిణం: 30'-0" వెడల్పురోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.562, పడమర: ఫ్లాట్ నెం.564.		
2	రుణ ఖాతా నెం.లు ,X0HEHYD00000721248). డిమాండ్ నోటీసు తేది: 13-12-2021 1) నల్లబంటు (శ్రీనివాస్), 2) పంజా త్రివుర సుందరి : ఇరువురి నివాసం: 18-23, కమలానగర్, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్-500001.	Rs. 15,20,549/-	08-12-2021 నాటికి రూ. 26,48,453.72 దానిపై వడ్డీతోసహా
	ఆస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: కొత్తపేట్ గ్రామం, ఉప్పల్ రెవెన్యూ మండలం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల అల్‌కాసి రూఫ్‌తో 1138చ.అ.ల పూర్తి ఫ్లాంట్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 569చ.అ.ల మరియు మొదటి అంతస్తులోని 569చ.అ.ల ఫ్లాంట్ ఏరియా కలిగియున్న 105చ.గ.లు లేదా 87.78చ.మీ.లు కలిగియున్న ఇంటి నెం.1-2-27 గల మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: షేక్ మహబూబ్ ఇల్లు, ఇ.నెం.2-29, దక్షిణం: ఐ.పెద్దయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఐ.పెద్దయ్య ఇల్లు.		
3	రుణ ఖాతా నెం.లు ,X0HEHYD00001909371 and X0HEHYD00002354827) డిమాండ్ నోటీసు తేది: 13-12-2021 1) వెంకటేశ్వర్లు కటకం, తండ్రి మల్లయ్య, 2) అంజలి కటకం, 3) శ్రీ వెంకటేశ్వర జ్యూవెల్రీ వర్క్: అందరి నివాసం: ఫ్లాట్ నెం.9, శ్రీ బాలాజీ కాలనీ, కర్మాన్‌ఘాట్ టిఐఆర్ కాలేజ్, హైదరాబాద్-500079.	Rs. 17,50,000/- 14,00,000/-	08-12-2021 నాటికి రూ. 32,79,993.92 దానిపై వడ్డీతోసహా
4	రుణ ఖాతా నెం.లు ,X0HEHYD00002387310 and X0HEHYD00004097177). డిమాండ్ నోటీసు తేది: 13-12-2021. 1) వి మహ్మద్ సర్వార్ మియా, తండ్రి లాల్ మహ్మద్, 2) షబ్రమస్సీసా బేగం, భర్త మహమ్మద్ సర్వర్ మియా, 3) మహ్మద్ ఇమ్రాన్, తండ్రి మహమ్మద్ సర్వార్ మియా, అందరి నివాసం: 2-6-105, న్యూ మింట్ కాలనీ, రైల్వే స్టేషన్ దగ్గర, చెర్లపల్లి, ఉప్పల్, హైదరాబాద్-500051. 4) మెరట్స్ ఎంటర్‌ప్రైజెస్, ఫ్లాట్ నెం.19, షేడ్-1, బిఎన్ రెడ్డినగర్, చెర్లపల్లి, హైదరాబాద్-500051. 5) యూనిక్ ఎంటర్‌ప్రైజెస్, ఇ.నెం.1, పెద్ద చెర్లపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్-500051.	Rs. 21,00,000/- 10,00,000/-	08-12-2021 నాటికి రూ. 29,05,769.05 దానిపై వడ్డీతోసహా
	ఆస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: ప్లాట్ నెం.2, ఓల్డ్ విలేజ్, చెర్లపల్లి గ్రామం, కాప్రా మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల (గ్రౌండ్ ఫ్లోర్ 1800చ.అ.లు, మొదటి అంతస్తు 1800చ.అ.లలో) 3600చ.అ.ల ఫ్లాంట్ ఏరియాతో 200చ.గ.లు లేదా 167.2చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.190లోని ఫ్లాట్ నెం.105 పార్ట్‌పై ఇంటి నెం.2-6-105 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.105 పార్ట్, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.103, పడమర: 40' వెడల్పు రోడ్డు.		
5	రుణ ఖాతా నెం.లు ,X0HEHYD00002471498) డిమాండ్ నోటీసు తేది: 03-02-2022 1) ఉమేష్ కుమార్ పాశం, తండ్రి సైదయ్య, 2) మాధవి లత పాశం, భర్త ఉమేష్ కుమార్ పాశం, ఇరువురి నివాసం: 13-6-443/147, నేతాజీనగర్, అక్షర స్కూల్, లాంగర్ హౌస్, గోల్కొండ-500008. 3) వెర్టికల్ విన్యాలిటీస్ (ప్రైవేట్ లిమిటెడ్, 6-3-663/7/6, ఫ్లాట్ నెం.302, సాయి ప్రియా అపార్ట్‌మెంట్స్, ఖాజా అలీబాగ్, సోమాజిగూడ, బైరాబాద్, హైదరాబాద్-500082.	Rs. 1,30,00,000/-	03-01-2022 నాటికి రూ. 1,27,71,380.02 దానిపై వడ్డీతోసహా
	ఆస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: హుమాయున్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ వద్దగల 218 చ.గ.లు లేదా 182.24 చ.మీ.ల విస్తీర్ణంతో (గ్రౌండ్ + మొదటి అంతస్తులు కలిగిన) సర్వే నెం.7 లోని ఫ్లాట్ నెం.11 పై మున్సిపల్ నెం.10-3-282/2/ఏ/17 మరియు 10-3-282/2/ఏ/17/1 కలిగిన ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.12 పై పొరుగువారి ఇల్లు, దక్షిణం: 30-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.10పై పొరుగువారి ఇల్లు. షెడ్యూల్ 'సి' ఆస్తి: సోమాజిగూడ, హైదరాబాద్ వద్దగల మున్సిపల్ నెం.6-3-663/7/6 కలిగిన ఆవరణలోని 300చ.గ.లకుగాను 36చ.గ.లు లేదా 25.08 చ.మీ.ల విడదీయలేని స్థలంతోసహా (ఉమ్మడి ఏరియాతోసహా) 850చ.అ.ల విస్తీర్ణపు "సాయి ప్రియా" గా తెలిసిన పేరుగల నివాసిత కాంప్లెక్స్ యొక్క 3వ అంతస్తులోని మున్సిపల్ నెం.6-3-663/7/6/302 కలిగిన ఫ్లాట్ నెం.302 మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్/ మెట్లు మరియు ఫ్లాట్ నెం.301, పడమర: ఓపెన్ టు స్కై. షెడ్యూల్ 'డి' ఆస్తి: సోమాజిగూడ, హైదరాబాద్ వద్దగల మున్సిపల్ నెం.6-3-663/7/6 కలిగిన ఆవరణలోని 300చ.గ.లకుగాను 49 చ.మీ.ల విడదీయలేని స్థలంతోసహా గ్రౌండ్ ఫ్లోర్‌లో 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1050చ.అ.ల (ఉమ్మడి ఏరియాతోసహా) విస్తీర్ణపు "సాయి ప్రియా" గా తెలిసిన పేరుగల నివాసిత కాంప్లెక్స్ యొక్క 3వ అంతస్తులోని మున్సిపల్ నెం.6-3-663/7/6/301 కలిగిన ఫ్లాట్ నెం.301 మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్/ మెట్లు మరియు ఫ్లాట్ నెం.302.		

తేది: 10-02-2022
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
జోనల్ ఆఫీసు కూకట్‌పల్లి-18915.
రోడ్ నెం.5-1-63/3, 26 అంతస్తు, కెఆర్ టవర్స్ కాంప్లెక్స్, కూకట్‌పల్లి హైదరాబాద్-500 072.

బహిరంగ ప్రకటన

1. రిడుమాహ : శ్రీ కె.నరహరి, (ఎఎఫ్ 4353862), డోర్ నెం.5-2-63/3, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-500072. 2. రిడుమాహ: శ్రీ కె.నరహరి, హెచ్ ఎంప్లాయీ (ఎఎఫ్ 4353862) ఇంటి నెం.3-87, తిల్లా